మొయినాబాద్‌లోని తోలుకట్టా గ్రామంలోని పీవీ మెడిసినల్ గార్డెన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

ఆమనగల్లులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ

షాద్‌నగర్ పట్టణంలోని 20వ వార్డులో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్

ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

ముప్పన్నెల మురిపెం

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకుడు శివసాయి

చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఆయా నియోజవర్గాల పరిధిలోని మండల కేంద్రాలతో పాటు పట్టణాలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు పార్టీ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలు సంఘాల నేతలు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

- న్యూస్ నెట్ వర్క్ 26, నమస్తే తెలంగాణ

ఘనంగా గణతంత్ర దిన వేడుకలు
జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు
అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
పలు వేషధారణలలో ఆకట్టుకున్న చిన్నారులు

తుర్కయాంజాల్ సహకార సంఘం ఆవరణలో జెండా ఎగురవేస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్తయ్య

యాచారం : స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు

షాద్‌నగర్‌లో గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు

పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండాను ఎగురవేసిన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు

కేశంపేటలో భారతమాత, ఝాన్సీరాణి వేషధారణలో విద్యార్థినులు, చిత్రంలో అధికారులు

ఇబ్రహీంపట్నంరూరల్ : టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డికి ప్రశంసాపత్రం అందజేసి సత్కరిస్తున్న అటవీశాఖ డివిజన్ అధికారి వేణుమాదవ్

యాచారం మండలం మేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ వద్ద జెండాకు గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

మంచాల : లోయపల్లిలో జెండాను ఎగురవేస్తున్న గ్రామస్తులు

ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద..

మొయినాబాద్ ఎంపీడీవో కార్యాలయం వద్ద..

షాబాద్: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో అపర్ణ

కొందుర్గు తహసీల్దార్ కార్యాలయం వద్ద..

గిరిజన హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్య

పెద్దఅంబర్‌పేట, జనవరి 26 : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూరులోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కాలేజీలో ఆదివారం రాత్రి ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొండనాగుల మండలంలోని అంబగిరికి చెందిన ఎస్టీ (చెంచు) విద్యార్థిని ఉడతనూరి సౌమ్య (17) గిరిజన హాస్టల్‌లో ఉంటూ బైపీసీ రెండో ఏడాది చదువుతున్నది. ఎప్పటిలాగే ఆదివారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 7 గంటల మధ్యలో విద్యార్థినులంతా హాస్టల్‌లోనే తినేందుకు వెళ్లారు. ఈ సమయంలో సౌమ్య హాస్టల్ గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఆమెను వనస్థలిపురంలోని ఏరియా దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మేనబావతో ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమని సమాచారం. ఈ విషయంపై విద్యార్థిని తన నోటు పుస్తకంలోనూ లేఖ రాసినట్టు తెలుస్తున్నది. మరోవైపు, గతంలోనూ సౌమ్య ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు సమాచారం. దీనిపై హాస్టల్ సిబ్బంది అప్పట్లోనే విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడినట్టు తెలుస్తున్నది. కాగా పోలీసులు హాస్టల్‌కు వచ్చి విద్యార్థినులను విచారించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

శంకర్‌పల్లి ప్రజలకు రుణపడి ఉంటా

చేవెళ్ల రూరల్, జనవరి 26 : శంకర్‌పల్లి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం పాలక మండలి చివరి రోజు పురపాలక సంఘం సమావేశ మందిరంలో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు సంతోశ్‌రాథోడ్, సంధ్యారాణి అశోక్‌కుమార్, గోపాల్, లక్ష్మమ్మారాంరెడ్డి, అశోక్, రాములు, చంద్రమౌళి, లావణ్యా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, వాణిప్రకాశ్, నూర్జహాబేగం, శ్వేతా పాండురంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు రజినీ శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మహబూబ్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ తన పుట్టిన రోజు సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు.

- కడ్తాల్ జనవరి 26

రాజ్యాంగాన్ని రక్షించాలి

తుర్కయాంజాల్, జనవరి 26 : రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, వివేకానంద విగ్రహాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, వివేకానంద విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసిన కౌన్సిలర్ అయిలయ్యను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధా, కౌన్సిలర్లు శ్రీలత, ధన్‌రామున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాగ్యనాయక్, కిషన్, వెంకట కృష్ణ, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చేవెళ్లటౌన్, జనవరి 26: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కాలె యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్ రాములు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్య రెడ్డి, మండల అధ్యక్షుడు వీరెందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారుల నియామకం

రంగారెడ్డి, జనవరి 26 (నమస్తేతెలంగాణ) : రంగారెడ్డిజిల్లాలోని మున్సిపాలిటీలకు ప్రభుత్వం ఆదివారం ప్రత్యేకాధికారులను నియమించింది. మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగిసింది. వారి స్థానంలో ప్రత్యేకాధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 13 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్లలో నేటినుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం కానుంది. ఇప్పటికే గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీల్లో కూడా ప్రత్యేకాధికారులే పాలన కొనసాగించనున్నారు.

మున్సిపాలిటీ	ప్రత్యేకాధికారి..
ఆదిబట్ల	అదనపు కలెక్టర్
ఆమనగల్లు	బీ శ్రీనివాస్ (జేడీఎంఏ)
బండ్లగూడ జాగీర్	పి. శ్రీధర్ (జేడీఎంఏ)
ఇబ్రహీంపట్నం	అదనపు కలెక్టర్.
జల్‌పల్లి	బి. శ్రీనివాస్ (జేడీఎంఏ)
మణికొండ	జె. శ్రీనివాస్‌రావు (ఆర్‌డీఎంఏ)
నార్సింగి	పి. శ్రీధర్ (జేడీఎంఏ)
పెద్దఅంబర్‌పేట్	అదనపు కలెక్టర్
షాద్‌నగర్	అదనపు కలెక్టర్
శంషాబాద్	పి. శ్రీధర్ (జేడీఎంఏ)
శంకర్‌పల్లి	సాయినాథ్ (డీడీఎంఏ)
తుక్కుగూడ	బి.శ్రీనివాస్ (జేడీఎంఏ)
తుర్కయాంజాల్	అదనపు కలెక్టర్
మున్సిపల్ కార్పొరేషన్లు..	
మీర్‌పేట్	అదనపు కలెక్టర్
బడంగ్‌పేట్	పి.శ్రీనివాస్‌రెడ్డి (ముఖ్యమంత్రి, స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

చేవెళ్ల రూరల్, జనవరి 26 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చేవెళ్ల మండల పరిధి ఈర్లపల్లి, శంకర్‌పల్లి మండల పరిధి ఎర్వగూడ గ్రామంలో నిర్వహించారు. ఈర్లపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

గ్రామస్తుల వాగ్వాదం..

ఎమ్మెల్యే కాలె యాదయ్య కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తుండగా మధ్యలో గ్రామస్తులు కలుగజేసుకొని అర్హులకు పథకాలు అందడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల, శంకర్‌పల్లి ఎంపీడీవోలు హిమబిందు, వెంకయ్యగౌడ్, చేవెళ్ల, శంకర్‌పల్లి తహసీల్దార్లు కృష్ణయ్య, సురేందర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఈర్లపల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్, శంకర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి సురేశ్‌బాబు, శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ స్వర్ణలతాభాస్కర్, ఏవో శంకర్‌లాల్, ఏఈ ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మూడు మండలాల్లో

ఆమనగల్లు/ కడ్తాల్/మాడ్గుల్ : ఆమనగల్లు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో ఆదివారం ప్రభుత్వ పథకాల పంపిణీ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తదనంతరం పోలేపల్లి గ్రామంలో 11 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 160 మందికి రేషన్ కార్డులు, 122 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 1157 మందికి రైతు భరోసా కింద మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీతానర్సింహతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కడ్తాల్ మండలంలోని కొండ్రిగాన్‌బోడ్‌తండాలో 9 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 122 మందికి రేషన్ కార్డులు, 9 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 326 మందికి రైతు భరోసా కింద మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి, ఎంపీడీవో సుజాత, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను అందజేశారు. మాడ్గుల్ మండలంలోని సుద్దపల్లి గ్రామంలో 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 281 మందికి రేషన్ కార్డులు, 105 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 403 మందికి రైతు భరోసా కింద మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మండల ప్రత్యేకాధికారి నర్సిరెడ్డి, ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ వినయ్‌సాగర్, ఏవో అరుణకుమారి అందజేశారు. కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, ఏడీఏ ఆదిలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ కిషన్‌రెడ్డి, తహసీల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, మాజీ సర్పంచ్ బలరాం, ఉప సర్పంచ్ అంజన్‌రెడ్డి, ఆర్ఐ చెన్నకేశవులు, ఏపీవో మాధవరెడ్డి పాల్గొన్నారు.

కొత్తూరు: మక్తగూడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

మక్తగూడలో

కొత్తూరు : మండలంలోని మక్తగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, ఏవో గోపాల్, మండల ప్రత్యేక అధికారి లీన, గ్రామ ప్రత్యేక అధికారి సందీప్, ఆర్ఐ రాంబాబు, మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు మల్లేశ్, శ్రీరాములు, రాందాస్‌నాయక్, శేఖర్‌రెడ్డి, దయానంద్‌గుప్తా. సురేందర్ పాల్గొన్నారు.

మంచాల: మండలం లింగంపల్లి గ్రామంలో పలు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కవాడిపల్లిలో..

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిధిలోని కవాడిపల్లిలో తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవాడిపల్లికి 86 ఇందిరమ్మ ఇండ్లు, 296 రైతు భరోసా, 52 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 211 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో రంగారావు, ఎంపీడీవో శ్రీవాణి, మార్కెట్ వైస్‌చైర్మన్ భాస్కర్‌చారి, మాజీ ఎంపీపీ రేఖామహేందర్‌గౌడ్, హరితాధన్‌రాజ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ దాస్‌గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, చిత్తారి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, రమేష్, బబిత, సూరిబాబు, రజినీకాంత్‌రెడ్డి, నాయకులు శివకుమార్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పోమాల్‌పల్లిలో

కేశంపేట : మండలంలోని పోమాల్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులను మండల ప్రత్యేకాధికారి రాజారత్నం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆజంఅలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో శిరీష మాట్లాడుతూ.. మొత్తం 1215మంది లబ్ధిదారులకు రైతు భరోసా మంజూరైందన్నారు. ఏపీవో అజీజ్‌అహ్మద్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఐదుగురు లబ్ధిదారులు ఎంపికయ్యారన్నారు. సమావేశంలో ఎంపీవో కిష్టయ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి కృష్ణయ్య, కార్యదర్శి ధనుంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, స్థానికులు రమేశ్, కృష్ణయ్య, శ్రీనివాస్, ముత్యాలరెడ్డి, బాలమణి, చంద్రయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్ : మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను మత్స్య సహకార సంస్థ రాష్ట్ర చైర్మన్ సాయికుమార్ అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్ రావు, తహసీల్దార్ గౌతంకుమార్, ఎంపీడీవో సంధ్య, వ్యవసాయ మండల అధికారి అనురాధ, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈవోలు కుమార్, సునీల్, ఇరిగేషన్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ నర్సింహులు, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, సుదర్శన్, స్వప్న, మాజీ సర్పంచ్ మనోజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, నాయకులు మహేందర్‌ముదిరాజ్, శంకర్‌ముదిరాజ్, తదిరుతులు పాల్గొన్నారు.

షాబాద్ మండల పరిధిలో..

షాబాద్ : మండల పరిధిలోని ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. సురేందర్‌రెడ్డితో కలిసి గ్రంథాలయ సంస్థ రంగారెడ్డిజిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, డిప్యూటీ తహసీల్దార్ మధు, వ్యవసాయాధికారి వెంకటేశం, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎంపీవో శ్రీనివాస్, గ్రామ ప్రత్యేకాధికారి వెంకటరమణ, ఏపీవో వీరాసింగ్, పంచాయతీ కార్యదర్శి గౌరిసింధు, ఏఈవో గీత తదితరులు పాల్గొన్నారు.